

**అన్వేషనేత్రం,హైదరాబాద్:**

ప్రజల హక్కులు, సంక్షేమం కోసం పోరాడినందుకు గత ప్రభుత్వాల హయాంలో నమోదైన తప్పుడు కేసుల విషయంలో గౌరవ భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ రెడ్డి అన్నగారితో నేను మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు కలిసి కోర్టుకు హాజరయ్యాము.ప్రజల కోసం చేసే పోరాటంలో ఎన్ని కేసులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదు. న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.






**పెదగాని సోమక్క గారి కుటుంబాన్ని లిపరామర్శించిన మాజీ వీూ, రాష్ట్ర ఫైనాన్స్ లికమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గారు**

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న గారి మాతృమూర్తి పెదగాని సోమక్క గారు ఇటీవల వృద్ధాప్యంతో పరమపదించినారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



కుడుముల సత్తయ్య గారి కుమార్తె వివాహం వేడుకల్లో 34వ వార్డు కౌన్సిలర్ గౌరవ శ్రీమతి గంధం బాలేంద్ర పాండుగార్లు. మరియు పెద్దలు కాంపాటి పుల్లయ్య గారు,వా..ఎ.ఫంక్షన్ హాల్ నాయక్ గూడ కూసుమంచి మండలం ఖమ్మం జిల్లా
దంపతులను ఆశీర్వదించడం జరిగింది

## పలు శుభకార్యాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**అన్వేషనేత్రం,హైదరాబాద్ :**

నకిరేకల్ పట్టణానికి చెందిన దుస్స సత్యనారాయణ మనుమడిల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించారు.. చిట్యాల పట్టణానికి చెందిన ఏశబోయిన శేఖర్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన గాదగోని రవి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు...
కట్టంగూర్ మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి సుధాకర్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..
కట్టంగూర్ మండలం నారెగూడెం గ్రామానికి చెందిన దుప్పెల్లి రామచంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..కట్టంగూర్ పట్టణానికి చెందిన మద్దెల అంజయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..శాలిగౌరారం మండలం ఊట్కూర్ గ్రామానికి చెందిన బొడ్డు ఇస్తారి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..



# అంబేద్కర్ అభయ హస్తం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ**



జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మరియు రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట మండలం కేసారం గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి చింత సైదులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇస్తానన్న అంబేద్కర్ అభయ హస్తం ఈ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మాదిగల సంక్షేమం కోసం ఉద్యమిస్తామని మాదిగల హక్కుల కి నిరంతరం పోరాటం చేసి మాకు రావాల్సిన హక్కుల్ని సాధించుకుంటామని పేర్కొనడం జరిగింది. అసైన్డ్ భూములు రెగ్యులరేషన్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు చింత శ్రీను మాదిగ సూర్యాపేట రూరల్ మండల యువజన అధ్యక్షులు చింత మురళి మాదిగ మండల ఉపాధ్యక్షులు సతీష్ సురేష్ వెంకటేష్ రాములు శ్రీరాములు చంటిబాబు జగదీష్ గురుమూర్తి ఎల్లయ్య సోమయ్య వెంకటయ్య మైసయ్య ఈశ్వర్ తదితరులు

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి లండన్‌లోని ప్రసిద్ధ అంబేద్కర్ హౌస్‌ను సందర్శించారు.బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు 1921–22లో లండన్‌లోని ప్రిమ్‌రోజ్ ప్రాంతంలోని 10 కింగ్ హెన్రీ'స్ రోడ్‌లో నివసించారు. ఆ చారిత్రక ఇంటిని ముఖ్యమంత్రి గారు దర్శించుకున్నారు.మహనీయులు డాక్టర్ అంబేద్కర్ గారి హౌస్‌ను సందర్శించడం ఒక ఆధ్యాత్మిక క్షేత్రాన్ని సందర్శించడం లాంటిది. ఇది జీవితకాలపు స్ఫూర్తినిస్తుంది. సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేయాలన్న నా ఆకాంక్ష మరింత పెరిగింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సందర్శకుల డైరీలో రాశారు.అంబేద్కర్ హౌస్‌ను ప్రస్తుతం డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అంకితమైన మ్యూజియంగా ఏర్పాటు చేశారు. రాజ్యాంగబద్ధత, సమానత్వం, కులరహిత సమాజం, అణచివేత లేని సమాజం, సామాజిక న్యాయానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం వంటి ఆయన సిద్ధాంతాలను ఈ మ్యూజియం ప్రతిబింబిస్తుంది.దాదాపు గంటపాటు సాగిన పర్యటనలో అంబేద్కర్ మ్యూజియం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన యాంటీ కాస్ట్ డిస్క్రిమినేషన్ అలయన్స్ (ఏసీడీఏ) చైర్ శ్రీమతి సంతోష్ దాస్ వీదీజు, యూకేలో బాబాసాహెబ్ జీవితానికి సంబంధించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి గారికి వివరించారు.పర్యటన పూర్తయిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "నా జీవితంలో ఇది గొప్ప క్షణాల్లో ఒకటి. భారతీయుల్లో గొప్ప వ్యక్తుల్లో ఒకరైన బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జీవితంలోని వ్యక్తిగత కోణాన్ని చూసి, ఆయనతో ముడిపడిన వస్తువులను తాకగలగడం ఎంతో గొప్ప అనుభూతి" అని అన్నారు.



## బంగారుమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్, అన్వేషనేత్రం :**

బోడుప్పల్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా బంగారుమైసమ్మ అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి బంగారుమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోడుప్పల్ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బోడుప్పల్ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.






**అన్వేషనేత్రం నాగార్జునసాగర్ :**

నల్గొండ జిల్లా,భూదాన్ పోచంపల్లి మండలం,దొంతిగూడెం గ్రామం పరిధిలోని కెమికల్ ఫ్యాక్టరీ ఫార్మా పరిశ్రమల్లో రియాక్టర్ ప్రేలుడు ఘటనలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,పెద్దవూర మండలం,చిన్న గూడెం గ్రామానికి చెందిన చెన్ను నాగిరెడ్డి మృతి చెందారు.ఈ ఘటనకు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ,రియాక్టర్ ప్రేలుడులో అసువులు బాసిన కార్మికుడికి కెమికల్ ఫ్యాక్టరీ(ఫార్మా కంపెనీ) యాజమాన్యం మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులతో నిర్విరామంగా చర్చించి,చెన్ను నాగిరెడ్డి గారికి ఫార్మా కంపెనీ ద్వారా,బాధిత కుటుంబ సభ్యులకు 2.9 కోట్ల రూపాయలను పరిహారకంగా ఇప్పించడానికి అహర్నిశలు కృషిచేసి,చిన్న గూడెం గ్రామం బాధితుని ఇంటికి వెళ్లి,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,తీవ్ర వేదనతో ఉన్న వారి కుటుంబ సభ్యులను చూసి చలించి,మీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు, ఎక్కడ,ఏ ఆపద వచ్చినా మీ పెద్దన్నగా వెన్నుదన్నుగా నేనుంటాను అని ధైర్యాన్ని నింపి ఓదార్చిన...స్థానిక శాసనసభ్యులు
గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి.

## బుల్లెట్ ట్రైన్ కొరకు రిలే నిరాహార దీక్షలో అడ్తి అసోసియేషన్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :23 (అన్వేషణేత్రం):**

జాతీయ రహదారి 65 కు సమాంతరంగా రైల్వే లైను, రైల్వే కారిడార్ సాధన కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ అడ్తి అసోసియేషన్ అధ్యక్షులు తూ డి విద్యాసాగర్ అన్నారు. ఆదివారం రైతు బజార్ వద్ద రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరంలో వారు ఒక రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి రైల్వే లైన్ మార్గం వచ్చినట్లయితే వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. పట్టణంలోని గాంధి విగ్రహం నుండి రైతుబజార్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి కుమార్ కోశాధికారి ఉప్పల నరసింహారావు, ఉపాధ్యక్షులు సోమ సోమేశ్వరరావుగౌరవ సలహా దారులు రంగినేని వెంకటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కందిమల్ల సత్యనారాయణ, శ్రీరంగం నరసింహారావు, గుండా సుధాకర్, ఉప్పల చంద్ర వెంకన్న, తోట బిక్షం, సిరా మహేందర్ , బజ్జూరి శ్రీనివాస్, మహంకాళి ఉపేందర్, నరేంద్రుని నర్సింగ్, తొగరి కామంచయ్య, బోనగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవం

**- శ్రీ నాంచారమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల మహోత్సవం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 23 ( అన్వేషనేత్రం):



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవం అని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో కొలువై ఉన్న శ్రీ ఎరుకల నాంచారమ్మ బోనాల ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. నాంచారమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని కోళ్లను యాటలను బలిచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కుంభం రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, 24 వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, దైద కృష్ణ, ఈద ప్రవీణ్, రాచూరి శ్రీను, మొగిలి రాములు, మొగిలి లింగయ్య, నల్గొండ వెంకన్న, మొగిలి దశరథ, చర్లపల్లి వెంకన్న, వెలుగు రాములు, మొగిలి యాదగిరి, మొగిలి ఉప్పలయ్య, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి టూర్స్ - ట్రావెల్స్ ను ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 23 ( అన్వేషనేత్రం):

పట్టణంలోని విటి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి టూర్స్ ట్రావెల్స్ ను ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జ్యోతి వెంకట్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు, షేక్ జహీర్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, పడిదల రవి, చెంచల నిఖిల్, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహంలోకి అడుగుపెట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి







**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :23 (అన్వేషనేత్రం):

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. తన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ రామిరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ అబ్దుల్ కరీం, కేశవులు, మాజీ ఎంపీటీసీ ఏల్గురి వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, కెక్కిరేణి శ్రీనివాస్, వెన్న ఉపేందర్, రాపర్తి నాగరాజు, మైనార్టీ టౌన్ అధ్యక్షులు గౌస్, ఎస్.ఎస్. సాజీద్, రహీం, కిరణ్, నర్సింగు కిరణ్, పిల్లల నాగరాజు, సాత్విక్, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, బొల్లం వెంకన్న, నూకల మనోజ్, షేక్ గౌస్, బాషా, సోహెల్, రావుల రమేష్, నజీర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైరు నాగరాజు, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో ముచ్చర్ల శ్రీనివాస్ ప్రతిభకు రాష్ట్రస్థాయి అవార్డు

నల్లగొండ,ఆగస్టు 23 (అన్వేషనేత్రం ప్రతినిధి):



రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ది హన్స్ ఇండియా ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల శ్రీనివాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. హైదరాబాద్‌లో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శాలువాతో సత్కరించి అవార్డును అందజేశారు. ఫోటోగ్రఫీ రంగంలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య, శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్ తదితరులు పాల్గొని ముచ్చర్ల శ్రీనివాస్‌ను అభినందించారు. పలువురు ప్రముఖులు, పాత్రికేయులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## చెన్నమ్మ మృతదేహానికి నివాళులు



అన్వేషనేత్రం, హైదరాబాద్ :

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 05వ వార్డుకి చెందిన చెవుగోని చెన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.

## బోడుప్పల్ బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవార్లను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ దంపతులు



అన్వేషనేత్రం మల్కాజ్గిరి :

మల్కాజ్గిరి నగరపాలకసంస్థ, బోడుప్పల్ సర్కిల్, బోడుప్పల్ డివిజన్ పరిధిలో బోనాల పండుగను పురస్కరించుకొని బంగారు మైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లను మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,వారి కుటుంబ సభ్యులు, కాలని అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు,

ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు తీసుకురావాలని అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో కాలనీల అసోసియేషన్ సభ్యులు,యువనాయకులు, గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు మీకు ఒక చిన్న ప్రోత్సాహకరమైన మాట...




అన్వేష్ నేత్రం,హైదరాబాద్ :

తొందరపడకండి... సరైన సమయం వచ్చినప్పుడు అన్నీ జరుగుతాయి

జీవితంలో ప్రతి విషయం మనం అనుకున్న సమయంలోనే జరగాలని కోరుకుంటాం. మన ప్రయత్నాలకు వెంటనే ఫలితం రావాలని, మన కలలు త్వరగా నెరవేరాలని ఆశపడతాం. కానీ జీవితంలో కొన్ని మంచి విషయాలకు సమయం, సహనం, నిరీక్షణ అవసరం. ఆలస్యం అవుతుందని నిరాశపడకండి. ఇతరులతో మీ జీవితాన్ని పోల్చుకొని తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి. ప్రతి ఒక్కరి ప్రయాణం వేరు, ప్రతి ఒక్కరి సమయం వేరు.

విత్తనం నాటిన వెంటనే చెట్టుగా మారదు. అది నేలలో వేళ్లు బలపరుచుకొని, సరైన కాలం వచ్చినప్పుడు మొలకెత్తి, ఎదిగి, చివరకు ఫలాన్ని ఇస్తుంది. మన జీవితంలోని కొన్ని కలలు కూడా అంతే. మన చేతిలో ఉన్నది ప్రయత్నం చేయడం, సహనంతో ముందుకు సాగడం, ఆశను కోల్పోకుండా ఉండడం. సరైన సమయం వచ్చినప్పుడు జరగాల్సింది తప్పకుండా జరుగుతుంది. కాబట్టి దేనికీ తొందరపడకండి.

కేతపల్లి, అన్వేషనేత్రం :

గుడివాడ గ్రామంలో నిర్వహించిన కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ సందర్భంగా లి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సోదరులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ కంఠమహేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గౌడ సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తపస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్**

**నల్లగొండ,ఆగష్టు 23 ( అన్వేషనేత్రం ప్రతినిధి**

):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26న నల్గొండ పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి “గురువందన కార్యక్రమం” నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ తెలిపారు. జ్ఞాన సంపదకు నిలయమైన గురువు గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని చాటేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న ఉపాధ్యాయులను సన్మానించనున్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, ఎస్ఓలు, మండల బాధ్యుల ఉమ్మడి సలహాలు, సూచనల ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.వీ.ఎన్. రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని గురువులకు వందనాలు పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తపస్ జిల్లా నాయకులు కోరారు.

# సీపీఎస్ రద్దు కోసం ‘చలో హైదరాబాద్’



**నల్లగొండ నుంచి 3 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల తరలింపు**

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్**

**నల్లగొండ, ఆగష్టు 23 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ‘చలో హైదరాబాద్’ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. యూనియన్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ మార్గాల్లో సుమారు 3 వేల మంది హైదరాబాద్‌కు బయలుదేరారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది ఉద్యోగులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా హామీని అమలు చేయలేదని కిరణ్‌కుమార్ విమర్శించారు. ఇచ్చిన హామీని ప్రభుత్వానికి గుర్తు చేసేందుకే ‘చలో హైదరాబాద్’ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి శాగంటి రోహిణి, జిల్లా మహిళా కార్యదర్శులు సుచరిత, రేణుక, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు భిక్షం, నాయకులు సోమనాథ్, గురిజ మహేష్, హేమంత్, శ్రీనివాస్, సంపత్, శైలజ, జ్యోతి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.





**పుణ్య దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు**

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న పద్మ గారికి హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అనుదిన అభివృద్ధి చెందుతూయేసుక్రీస్తు ప్రభువు మిమ్మల్ని మీ కుటుంబాన్ని చల్లగా దీవించాలని కోరుకుంటూ ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా పక్షాన మీకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ

మీ

సోదరుడు

గోల్ల రమేష్ అన్వేషనేత్రం ఎడిటర్ సామ్మల్ మీడియా న్యూస్ పేపర్స్ మ్యాగజిన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు


# సమాజ సేవకులు మహంకాళి ప్రణీత్ పుట్టిన రోజు వేడుకలు






**నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 23( అన్వేషనేత్రం ):**



సమాజ సేవకులు సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా ఉపాధ్యక్షులు మహంకాళి ప్రణీత్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోనీ సేవాసమితి కార్యాలయం లో సమితి సభ్యులు, కుటుంబ సభ్యులు, మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం సేవాసమితి లో సభ్యులుగా చేరిన వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భముగా సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ, మహంకాళి ప్రణీత్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఆర్య వైశ్య సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా ఉంటూనే నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. తమ సమితి ఎల్లప్పుడూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వివిధ సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. సభ్యుల సహకారంతో సమాజాభివృద్ధి దిశగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి గౌరవ సలహాదారులు గోపారపు రాజు ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ రాచకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బజ్జూరి శ్రీనువాసు సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, బుక్క రమేష్, తాటిశెట్టి హనుమంత్, మహంకాళి సోమయ్య,తల్లాడ కృష్ణమూర్తి, దేవరశెట్టి దుర్గా ప్రసాద్, చందా రాజశేఖర్, శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల ప్రోత్సాహమే సమాజాభివృద్ధికి పునాది






**తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :23 (అన్వేషనేత్రం):**

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజాభివృద్ధికి బాటలు వేయవచ్చని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య మాత్రమే సమాజాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్న ఆయన, సంక్షేమ పథకాల కంటే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 12 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కష్టపడి, స్వశక్తితో అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు. పద్మశాలిలు రాజకీయాల్లోకి మరింతగా రావాలని, అందుకు అన్ని రాజకీయ పార్టీలు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. తాను పద్మశాలి కావడం వల్లే తెలుగు అకాడమీ చైర్మన్‌గా అవకాశం లభించిందని పేర్కొంటూ, తెలుగు అకాడమీ తరఫున ఇంటర్మీడియట్ తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల నగదు పురస్కారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. తమ అకాడమీ ప్రతి సంవత్సరం దాదాపు రూ.10 కోట్ల విలువైన పుస్తకాలను ముద్రిస్తోందని తెలిపారు. సూర్యాపేటతో తనకు ఎంతో అనుబంధం ఉందని, మారోజు వీరన్న వంటి ప్రముఖులను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. సూర్యాపేట కొంతకాలంగా అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందని వ్యాఖ్యానించారు. తాను జీవించే కాలంలో తెలంగాణలోని 33 జిల్లాలను సందర్శించి అక్కడి పద్మశాలి సోదరులను కలుసుకోవాలన్న సంకల్పం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. తాను తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్‌కు అనుచరుడినని తెలిపారు. చారిత్రక నిర్మాణాలను కూల్చివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనాభా పరంగా ఐదవ స్థానంలో ఉన్న పద్మశాలిలు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాలను ఏర్పాటు చేయకుండా, సమాజ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పద్మశాలి సమాజ అభ్యున్నతికి, తెలుగు అకాడమీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. బీసీ అజెండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పెండం చంద్రశేఖర్, విశిష్ట అతిథి ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా, అధ్యక్షులు పెండం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి చల్లమల్ల వెంకటరమణ, కోశాధికారి పెండెం కృష్ణ కుమార్, కార్యవర్గం సభ్యులు వైద్యులు పెండం వెంకటరమణ, మానుపూరి రాములు, ముషం రవి, రావిరాల మల్లయ్య, యలగందుల రామలింగయ్య, మానుపూరి ప్రసాద్, సన్మాన గ్రహీతలు కందలగడ్డ మల్లికార్జునరావు, కొంపల్లి అజయ్ కుమార్, గాజుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో ప్రవేశాలు

**సెప్టెంబర్ 9 వరకు దరఖాస్తులకు అవకాశం.. నూతన కోర్సులతో ఉపాధి అవకాశాలు**

**నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్**




నల్లగొండ, ఆగష్టు 23 (అన్వేషణేత్రం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా, ధ్రువపత్ర తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ సూచించారు. నల్లగొండ ప్రాంతీయ కేంద్రంలో ఆదివారం అధ్యయన కేంద్రాల సలహాదారుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ నాయక్ మాట్లాడారు. వివిధ కారణాలతో సంప్రదాయ విద్యను కొనసాగించలేకపోయిన వారికి ఓపెన్ యూనివర్సిటీ విద్య ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దూరవిద్య విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఉపాధి అవకాశాలకు అనుగుణంగా కోర్సులు: విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు ధర్మ నాయక్ తెలిపారు. డిగ్రీ, పీజీ కోర్సులతోపాటు డిప్లొమా, ధ్రువపత్ర, నైపుణ్యాధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నూతన కోర్సుల ద్వారా ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే వీలుంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.

ఉద్యోగాల కల్పనకు సంస్థలతో ఒప్పందాలు: టెలికాన్ఫరెన్స్ ద్వారా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎల్.వి.కె. రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే టీసీఎస్, ఐకాన్, రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్, రాశి, వి-హబ్ తదితర సంస్థలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ, పీజీ కోర్సుల్లో అత్యధిక ప్రవేశాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది కూడా రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను ప్రవేశాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ అనిల్ బొజ్జ, మహిళా డిగ్రీ కళాశాల సమన్వయకర్త రాజారామ్, అధ్యయన కేంద్రాల సలహాదారులు శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.



# నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



## 2028 ఆగస్టుకల్లా ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి
## సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ,ఆగస్టు 23 ( అన్వేషనేత్రం ప్రతినిధి):

నల్లగొండ పట్టణాన్ని సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన జీవిత లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని నల్లగొండ క్లబ్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన అదనపు గదులు, సమావేశ మందిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ క్లబ్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, పట్టణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. క్లబ్ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. క్లబ్ పక్కనే ఉన్న ఎకరం స్థలాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని, కలెక్టర్‌తో మాట్లాడి భూమి కేటాయింపునకు కృషి చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ క్లబ్ తరహాలో నల్లగొండ క్లబ్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. నల్లగొండ పట్టణ ప్రజలకు 24 గంటల తాగునీరు అందించేందుకు రూ.125 కోట్లతో పనులు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడం తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని వెంకట్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అవసరమైన నిధులు సమకూర్చుకుని పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. 2028 ఆగస్టు నాటికి సొరంగ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో రూ.2 వేల కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ప్రస్తుతం రూ.5 వేల కోట్లకు పెరిగిందని, పనుల్లో ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించామని వివరించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నల్లగొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.900 కోట్లతో బాహ్య వలయ రహదారి నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు తగ్గడంతో పాటు నగర రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, సుమారు రూ.1,400 కోట్ల విలువైన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని చెప్పారు. రూ.300 కోట్లతో మురుగునీటి పారుదల వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రతి వార్డులో సీసీ రోడ్లు, ద్వంద్వ రహదారులు నిర్మిస్తామని తెలిపారు. జాతీయ నిధుల నుంచి రూ.15 కోట్లు కేటాయించి పట్టణ రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,300 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో రహదారి పనులు చేపడుతున్నామని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.2,500 కోట్లతో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. తాను ఎక్కడ ఉన్నా నల్లగొండకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ పాఠశాలను రూ.12 కోట్లతో అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాత పట్టణంలో రూ.10 కోట్లతో త్వరలో గ్రంథాలయం నిర్మిస్తామని చెప్పారు. విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ, ప్రాథమిక స్థాయి విద్యా పునాదులను బలోపేతం చేసే సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నల్లగొండ పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యంతో చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు గోలి అమరేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏదుల శ్రీధర్‌రెడ్డి, గుమ్మల జానకిరెడ్డి, క్లబ్ కార్యదర్శి చల్ల వెంకటరమణ, కాసర్ల వెంకటరెడ్డి, క్లబ్ సభ్యులు డాక్టర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ పథకాల అమలుపై ఉద్యమానికి పిలుపు





మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్

మేడి పాపయ్య జాతీయ అధ్యక్షులు , కేదాసి మోహన్ వీ౼్రూ రాష్ట్ర అధ్యక్షుడు మేరకు కరపత్రాల ఆవిష్కరణ జరిగింది
కరపత్ర ఆవిష్కరణకు వచ్చిన వారు
ముఖ్యఅతిథి మంచాల యాదగిరి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి సీఎం దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు స్వయం ఉపాధి రుణాలను అందించడానికి 15000 కోట్ల రూపాయలు కేటాయించాలి
హరులైన ప్రతి దళిత కుటుంబాలకు మూడు ఎకరాలు భూమిని ఇవ్వాలి లేదంటే మరో పోరాటానికి సిద్ధపడతాం
తెట్టే బావి రవీందర్ గురజాల నాగుల్ , జీవన్ , కొమరయ్య , అశోక్ , శ్రీను , వెంకటేష్ , ప్రవీణ్ , ఉదయ్ కూకట్పల్లి మూసాపేట్ జిహెచ్ఎంసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరణ జరిగింది.

సంత్ శిరోమణి గురు రవిదాస్ గారి 650 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గౌరనీయులు శ్రీ కాంతి కిరణ్ గారి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో ఈ రోజు కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా, ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ శిరోమణి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ గారు పాల్గొని రవి దాసు గారి జన్మ స్థలం కాశీ నగరం నుండి తీసుకువచ్చిన కలశపాత్రను మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారి చేతులతో ఎత్తుకొని నల్లగొండ జిల్లాకు తీసుకురావడం జరిగింది. ఈ పవిత్రమైన కలశాన్ని జిల్లా నుండి ప్రతి మండలానికి, ప్రతి గ్రామానికి చేరే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత



ముత్యాలరావు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ. సంత్ రవి దాసు గారి కార్యక్రమాల కన్వీనర్ మాస శ్రీనివాస్ .ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి. జిల్లా ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు నాగిళ్ల సైదులు. జిల్లా ప్రధాన కార్యదర్శిలు చిన్నెని జానీ. చిత్రం ఉదయ్. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి. మేదరి సైదులు. ఎస్సీ మోర్చా జిల్లా కోశాధికారి ఆదిమల్ల దేవేందర్. ఎస్సీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సామర్థ్యపు క్రాంతి . నల్గొండ మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న.తదితరులు పాల్గొనడం జరిగింది..

ఈ రోజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దైవ సన్నిధిలో తమ వివాహ వారికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్న వీ౼్రూ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీమతి శ్రీ. మేడి పాపన్న పుణ్య దంపతులకు

వివాహ వార్షికోత్సవశు భాకాంక్షలు

... మీసాల ఉప్పలయ్య -మాదిగ

రాష్ట్ర ఉపాదక్షులు
యాదగిరిగుట్ట





ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ గారి ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్న గారి పిలుపుమేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆలేరు మండలం అధ్యక్షులు ముద్దేపాక కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా: జంగ జాను ఉపాధ్యక్షులు :పంగ మహేష్ కోశాధికారి :పంగ విజయ్ కార్యదర్శి: సుంచు భాస్కర్ నీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగి స్వామి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తారపు నరేష్, జిల్లా నాయకులు బోగారం మురళి, మండల నాయకులు సుంచు రాములు , ఇటికాల బాలరాజు,ఉదయ్ భాస్కర్ మల్లయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి పర్యటన వివరాలు

తేది: 24-08-2026 సోమవారంఉదయం 10:00 గంటలకు నార్కట్‌పల్లి మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:45 గంటలకు నెమ్మాని గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11:15 గంటలకు తొండ్లాయి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:40 గంటలకు
చిన్నతుమ్మలగూడెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు
చిప్పలపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి, నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం మరియు మహిళా సమాఖ్య సంఘం భవనాన్ని ప్రారంభిస్తారు.కావున మండల ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు మరియు కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయగలరు..
ఇట్లు

నార్కెట్పల్లి మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి





అన్వేష్ నేత్రం,హైదరాబాద్ :

హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఓ డితల ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గం లో కమలాపూర్ మండల కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ సంబంధించిన పేర్లు ఇవ్వడం జరిగింది ఈరోజు మాట్ల కళ్యాణ్ కుమార్ మండల అధ్యక్షుడుగా నియమించడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిలివేరి రవికుమార్ ఈరోజు హుజురాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి హన్మకొండలో జరగబోయే ఎస్సీ డిపార్ట్మెంట్ బహిరంగ సభకు కమలాపూర్ మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలను ప్రజలను కమలాపూర్ మండల్ నుండి తరలించడం జరుగుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ౦౩ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మరియు అల్వాల శ్రీనివాస్ గారు జిల్లా నాయకులు



# కేకే కమిటీ నివేదికను ముఖ్యమంత్రి కి ఇవ్వాలి



## డాక్టర్ పిడమర్తి రవి

హైదరాబాద్, అన్వేషనేత్రం :

సెప్టెంబర్ 16న జరిగే రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళన సన్నాక సమావేశం ఈరోజు ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా డాక్టర్ పిడమర్తి రవి గారు హాజరు సెప్టెంబర్ 16న జరిగే రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం విజయవంతం చేయడం కోసం ఈరోజు ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో సనహాక సమావేశం జరిగింది. ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సెప్టెంబర్ 16న జరిగే రెండు తరాల ఉద్యమకారుల బహిరంగ సభ ను ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో నిర్వహిస్తామని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో విద్యార్థి గర్జన మాదిరిగా ఈ సభ ఉంటుందని పిడమర్తి రవి అన్నారు. ఈ సభలో రెండు తరాల ఉద్యమకారులు కవులు కళాకారులు మేధావులు, విద్యార్థులు రాజకీయ నాయకులు పాల్గొంటారని అన్నారు.సెప్టెంబర్ 16న జరిగే అపూర్వ సమ్మేళనం కేకే కమిటీపై ఒత్తిడి పెంచి.ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం,పెన్షన్,గుర్తింపు కార్డులు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ తో ఈ బహిరంగ సభ ఉంటుందని డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.అపూర్వ సమ్మేళన సభ విజయవంతం చేయుటకు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న వివిధ హాస్టల్స్ మరియు ప్రాంతాల ఇన్చార్జిలను డాక్టర్ పిరమర్తి రవి గారు నియమించారు

వరంగల్ హన్మకొండ జనగామా జిల్లా ల ఉమ్మడి మహాసభ విజయ వంతం కోసం వరంగల్ సిటీ లోని పాస్టర్ లను కలిసి వారినీ సభకు రావాలని అడగటం వారు అంతా ఏకమై కాంగ్రెస్ దళిత విభాగం పక్షాన మేమంతా కవ్వంపల్లి సత్యనారాయణ గారి వెంట ఉంటామని రేవంత్ రెడ్డిని గారి నాయకత్వం వర్ధిల్లాలి అని

**సభ సక్సెస్ కోసం మేమంతా వస్తామని పాస్టర్లు చెప్పటం జరిగింది.వారందరికీ ధన్యవాదాలు**

**ఇట్లు మీ చిలువేరు శ్రీనివాస్ చైర్మెన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౫ాజ డిపార్ట్మెంట్**



# కొత్త ఓటర్ల నమోదును ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హైదరాబాద్, అన్వేషనేత్రం:**

హనుమకొండ జిల్లా వడ్డేపల్లి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, 60 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పర్మనెంట్‌గా షిఫ్ట్ అయిన వారు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు తదితర అంశాలను పరిశీలించి, ఓటర్ల జాబితాను సక్రమంగా రూపొందించేందుకు కృషి చేయాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడిని కొత్త ఓటరుగా నమోదు చేయించేందుకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అర్హత కలిగిన ఒక్కరు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగలకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాధ్యతగా



పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు నవీన్ ను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, బి ఎల్ ఏ లు శ్రీనివాస్, స్వప్న కమల్, అక్మల్, సాజిద్, మీనా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం జిల్లా మేడి పాపన్న వదినమ్మకు పెళ్లిరోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో చేసుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ దేవుడు మీ కుటుంబాన్ని దీవించాలని కోరుకుంటూ

**మీ**

**లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీతఅలాగే ఖమ్మం జిల్లా తరఫున పెళ్లి రోజు శు భాకాంక్షలు**

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్



**నాగార్జున సాగర్ నియోజకవర్గం**

**హాలియా , చైతన్య ఫంక్షన్ హాల్**

చిన్న అనుముల గ్రామ వాస్తవ్యులు కోట ఈదయ్య - వెంకటమ్మ గారి కుమారుడు చి"గంగరాజు యాదవ్ - లక్ష్మి గౌతమి గార్ల వివాహ మహోత్సవం లో పాల్గొని...దేవి ఫంక్షన్ హాల్ , ధర్వేష్ పురం గుడిపల్లి మండలం గనిపల్లి గ్రామ వాస్తవ్యులు కొట్టే శ్రీను యాదవ్ -శైలజ గార్ల కుమార్తె చి"అనూష -రామలింగయ్య యాదవ్ గార్ల వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన లిూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారులిఈ కార్యక్రమంలో గనిపల్లి సర్పంచ్ గుడారి వెంకటేశ్వర్లు యాదవ్,ఉపసర్పంచ్ శ్రీను, బొల్లారం సర్పంచ్ రావు,ముక్కామాల ఉపసర్పంచ్ కిలారి శ్రీనివాస్ యాదవ్, మాదారిగూడెం సర్పంచ్ రాగం అంజయ్య యాదవ్, వెల్మగూడెం మాజీ సర్పంచ్ శ్రీను,మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం నాయకులు కట్టెబోయిన శ్రీనువాస్ యాదవ్, యువ నాయకులు కట్టెబోయిన మల్లేష్ యాదవ్,సైదులు, జానపాటి, విశాల్,పరమేష్ యాదవ్, మన్నెం కోటి, పిట్టల రామకృష్ణ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.


















| సమయం | కార్యక్రమం | స్థలం |
|---|---|---|
| 09.00AM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | పెద్దవంగర మండల రైతు వేదిక, పెద్దవంగర C/O MRO పెద్దవంగర |
| 09.30AM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | తొర్రూరు మండల MPDO కార్యాలయం, తొర్రూరు C/O MRO తొర్రూరు |
| 10.30AM | అంజనేయస్వామి టెంపుల్ 1వ వార్షికోత్సవం | చెర్లపాలెం, తొర్రూరు |
| 11.00AM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | రాయపర్తి మండల రైతు వేదిక, రాయపర్తి C/O MRO రాయపర్తి |
| 02.00PM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | పాలకుర్తి మండల రైతు వేదిక, పాలకుర్తి C/O MRO పాలకుర్తి |
| 02.30PM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | దేవరుప్పుల మండల MPDO కార్యాలయం, దేవరుప్పుల C/O MRO దేవరుప్పుల |
| 03.00PM | స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం | కొడకండ్ల మండల రైతు వేదిక, కొడకండ్ల C/O MRO కొడకండ్ల |












# ఆకలి తగ్గించి బరువు కరిగించే ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు



**ఓట్స్, చిలగడదుంపలు వెయిట్ లాస్‌కు ఉపయోగకరమైన కార్బ్స్**
**క్వినోవా పూర్తి ప్రొటీన్‌తో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం**
**బీన్స్, పప్పుధాన్యాలు ఆకలిని నియంత్రిస్తాయి**
**హోల్ వీట్ బ్రెడ్, పండ్లు పోషకాలతో పాటు ఫైబర్‌ను అందిస్తాయి**
**సరైన పరిమాణంలో తీసుకుంటే ఈ కార్బ్స్ బరువు తగ్గడంలో సాయపడతాయి**

బరువు తగ్గాలంటే చాలామంది ముందుగా కార్బోహైడ్రేట్లను పూర్తిగా తగ్గించేందుకు ప్రయత్నిస్తారు. అయితే అన్ని కార్బ్స్ ఒకేలా ఉండవు. కొన్ని ఆరోగ్యకరమైనవి కూడా ఉంటాయి. అవి శరీరానికి అవసరమైన శక్తిని అందించడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి బరువు తగ్గడంలో సాయపడతాయి. ఫైబర్, ప్రొటీన్, విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ ఆహారాలు వెయిట్ లాస్ ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి.

**ఓట్స్**

ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఆకలి త్వరగా వేయదు. దీంతో తరచూ స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. అందుకే ఉదయం అల్పాహారంగా ఓట్స్ తినడం మంచిది.

**చిలగడదుంపలు**

చిలగడదుంపలు నెమ్మదిగా జీర్ణమవుతాయి. శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తూ ఆకలిని నియంత్రిస్తాయి. వీటిలో విటమిన్ ఏ, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయి.

**బ్రౌన్ రైస్**

తెల్ల బియ్యంతో పోలిస్తే బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగించి అదనపు క్యాలరీలు తీసుకోకుండా చేస్తుంది.

**క్వినోవా**

క్వినోవా పూర్తి ప్రొటీన్ కలిగిన అరుదైన ధాన్యాల్లో ఒకటి. ఇందులో ఫైబర్, ప్రొటీన్ రెండూ అధికంగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం.

**బీన్స్, పప్పుధాన్యాలు**

రాజ్మా, శనగలు, మినుములు, కందిపప్పు వంటి బీన్స్, పప్పు ధాన్యాల్లో ప్రొటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేసి బరువు నియంత్రణలో సాయపడతాయి.

**హోల్ వీట్ బ్రెడ్**

మైదాతో తయారైన బ్రెడ్ కంటే హోల్ వీట్ బ్రెడ్ మంచి ఎంపిక. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా సాయపడుతుంది.

**పండ్లు**

యాపిల్, జామ, కమలాలు, బెర్రీల వంటి పండ్లలో సహజ చక్కెరలతో పాటు ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి తక్కువ కేలరీలతో ఎక్కువ పోషకాలు అందిస్తాయి.

**బరువు తగ్గడంలో ఎందుకు సాయపడతాయి?**

ఈ ఆహారాల్లో ఫైబర్, ప్రొటీన్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీంతో అనవసరంగా తినే అలవాటు తగ్గి మొత్తం క్యాలరీల వినియోగం నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు శరీరానికి అవసరమైన శక్తిని కూడా అందిస్తాయి.

# రోజూ మఖానా తింటే కొవ్వు కరుగుతుందా?

**మఖానా నేరుగా కొవ్వు కరిగించదు**
**కానీ బరువు తగ్గడంలో సాయపడుతుంది**
**ఫైబర్ ఎక్కువగా ఉండటంతో ఆకలి నియంత్రణ**
**రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది**
**యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్లతో జీవక్రియలకు మేలు**
**నూనె తక్కువగా వేసి, పరిమిత మోతాదులో తీసుకుంటే మంచిది**

బరువు తగ్గాలనుకునే వారు ఆరోగ్యకరమైన స్నాక్స్ కోసం వెతుకుతుంటారు. అలాంటి వాటిలో ఇటీవల ఎక్కువగా ప్రాచుర్యం పొందింది మఖానా (ఫాక్స్ నట్స్). తక్కువ క్యాలరీలు, మంచి పోషకాలు ఉండటంతో చాలామంది దీన్ని డైట్‌లో చేర్చుకుంటున్నారు. అయితే రోజూ మఖానా తింటే నిజంగానే శరీరంలోని కొవ్వు కరుగుతుందా? అనే సందేహం చాలా మందిలో ఉంది. నిపుణుల ప్రకారం మఖానా నేరుగా కొవ్వును కరిగించకపోయినా బరువు తగ్గే ప్రక్రియకు మాత్రం బాగా సాయపడుతుంది.మఖానాలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపు ఎక్కువసేపు నిండిన భావన కలుగుతుంది. దీంతో మధ్య మధ్యలో జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. అలాగే తక్కువ క్యాలరీలతోనే ఆకలి నియంత్రణలో ఉండటంతో రోజువారీ క్యాలరీల వినియోగం తగ్గే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది ఒక మంచి ప్రత్యామ్నాయ స్నాక్‌గా ఉపయోగపడుతుంది.ఇక రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా మఖానా సాయపడుతుంది. తీపి పదార్థాలు లేదా అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకుంటే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరిగి శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగే ప్రమాదం ఉంటుంది. కానీ మఖానా నెమ్మదిగా జీర్ణమవ్వడం వల్ల శక్తి క్రమంగా విడుదలవుతుంది. దీంతో ఆకలి తగ్గి, బరువు నియంత్రణ సులభమవుతుంది.అంతేకాకుండా మఖానాలో యాంటీ ఆక్సిడెంట్లు, మొక్కల ఆధారిత ప్రొటీన్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు జీవక్రియలు సక్రమంగా పనిచేయడానికి తోడ్పడతాయి. అయితే మఖానాను ఎక్కువ నూనె లేదా నెయ్యితో వేయించి తింటే ప్రయోజనం తగ్గిపోతుంది. కాబట్టి స్వల్పంగా వేయించి, పరిమిత మోతాదులో తీసుకుంటేనే బరువు తగ్గే ప్రయత్నాల్లో మంచి ఫలితాలు కనిపించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# చిన్నారుల మందులపై కేంద్రం కీలక ఆదేశాలు..

**నాలుగేళ్ల లోపు చిన్నారులకు కొన్ని మందులపై కేంద్రం ఆంక్షలు**
**క్లోర్‌ఫెనిరమైన్, ఫినైల్‌ఫ్రైన్ ఉన్న ఎఫ్‌డీసీ మందులకు ఇది వర్తింపు**
**మందుల లేబుల్‌పై హెచ్చరిక తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశం**
**నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం**
**ఈ మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీపై పరిమితులు**



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల లోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది.సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై "ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా, తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్ల లోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

# బ్రెయిన్ ఫాగ్... అందరినీ వేధిస్తున్న కొత్త సమస్య!

**అన్ని వయసుల వారిలో పెరుగుతున్న బ్రెయిన్ ఫాగ్ సమస్యలు**
**మానసిక అలసట, మతిమరుపు, ఏకాగ్రత లోపించడం ప్రధాన లక్షణాలు**
**తీవ్ర ఒత్తిడి, నిద్రలేమి, డిజిటల్ వినియోగమే కారణాలంటున్న నిపుణులు**
**జీవనశైలిలో మార్పులతో దీనిని అధిగమించవచ్చని సూచన**
**కరోనా వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా ఈ లక్షణాలు కనిపిస్తున్న వైనం**



ఒకప్పుడు పెద్ద వయసు వారిలో కనిపించే మతిమరుపు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఇప్పుడు అన్ని వయసుల వారినీ వేధిస్తున్నాయి. చిన్న విషయాలను మర్చిపోవడం, దేనిపైనా దృష్టి పెట్టలేకపోవడం, మానసికంగా అలసిపోయినట్లు అనిపించడం వంటి లక్షణాలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. వైద్య పరిభాషలో దీన్ని నిర్దిష్టమైన వ్యాధిగా చెప్పనప్పటికీ, ఈ లక్షణాలన్నింటినీ కలిపి 'బ్రెయిన్ ఫాగ్' (దీఘీఱఅ ఖీశీస్త్ర) అని పిలుస్తున్నారు. ఆధునిక జీవనశైలి ఒత్తిళ్ల కారణంగా ఈ సమస్య ఇప్పుడు యువత, ఉద్యోగులు, విద్యార్థులలో కూడా సర్వసాధారణంగా మారుతోందని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బ్రెయిన్ ఫాగ్ అనేది రోజువారీ జీవితంలో స్పష్టంగా కనిపిస్తుంది. గదిలోకి ఎందుకు వెళ్లామో ఒక్కసారిగా మర్చిపోవడం, పుస్తకంలోని ఒకే పేరాను పదే పదే చదివినా అర్థం కాకపోవడం, సాధారణ పనుల సమయంలో కూడా దృష్టిని కేంద్రీకరించలేకపోవడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. ఇలాంటి అనుభవాలు ఇటీవల కాలంలో ఎక్కువయ్యాయని, ఇది పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందని చాలామంది వాపోతున్నారు.

**ప్రధాన కారణాలు ఇవే..**

ఈ పరిస్థితికి దీర్ఘకాలిక ఒత్తిడే ప్రధాన కారణమని ఫరీదాబాద్‌లోని ఫోర్టిస్ ఎస్కార్ట్స్ హాస్పిటల్ న్యూరాలజీ డైరెక్టర్ డాక్టర్ వినీత్ బంగా వివరించారు. పని ఒత్తిళ్లు, ఆర్థిక సమస్యలు, చదువుల భారం, డిజిటల్ ప్రపంచం నుంచి నిరంతరం వెల్లువెత్తే సమాచారం మెదడు స్పష్టంగా ఆలోచించే సామర్థ్యాన్ని దెబ్బతీస్తోందని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక ఒత్తిడి జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశోధనలు కూడా రుజువు చేస్తున్నాయి.ఒత్తిడితో పాటు, నిద్రలేమి కూడా బ్రెయిన్ ఫాగ్‌కు మరో ముఖ్యమైన కారణం. తగినంత నిద్ర లేనప్పుడు మెదడు విశ్రాంతి తీసుకోలేదు. జ్ఞాపకాలను పదిలపరచుకోవడం, మెదడులోని వ్యర్థాలను శుభ్రపరచడం వంటి కీలక ప్రక్రియలకు ఆటంకం కలుగుతుంది. తక్కువ గంటలు నిద్రపోయి అలవాటు చేసుకున్న వారిలో కూడా క్రమంగా ఏకాగ్రత, నిర్ణయాలు తీసుకునే శక్తి సన్నగిల్లుతాయని డాక్టర్ బంగా హెచ్చరించారు.వీటితో పాటు గంటల తరబడి స్క్రీన్లకు అతుక్కుపోవడం, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, డీహైడ్రేషన్ వంటివి సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. కోవిడ్-19 వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత మిగిలిన దీర్ఘకాలిక ప్రభావాలు, ఆందోళన, డిప్రెషన్, హార్మోన్ల అసమతుల్యత కూడా బ్రెయిన్ ఫాగ్ లక్షణాలకు దారితీస్తాయి. ఇటీవలి కాలంలో ఈ తరహా అభిజ్ఞా సమస్యలు ముఖ్యంగా యువతలో పెరిగినట్లు పలు అధ్యయనాలు, నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రముఖ ఆంగ్ల పత్రిక 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా'తో పాటు ఇతర ఆరోగ్య ప్రచురణలు కూడా ఈ అంశంపై ప్రత్యేక కథనాలను ప్రచురించాయి.

**నివారణ, పరిష్కార మార్గాలు**

ఈ సమస్యను అధిగమించడానికి జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం చాలా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రోజూ కనీసం 7-8 గంటల పాటు నిరంతరాయంగా నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా ధ్యానం వంటివి పాటించడం ముఖ్యం. స్క్రీన్ సమయాన్ని తగ్గించుకోవడం కూడా తప్పనిసరి. ఒకవేళ ఈ లక్షణాలు తీవ్రంగా ఉంటే, వాటిని తేలికగా తీసుకోకుండా వైద్యులను సంప్రదించి ఇతర ఆరోగ్య సమస్యలేవైనా ఉన్నాయేమో నిర్ధారించుకోవడం మంచిది..

# వంటల్లో నూనె.. ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!

**వంటల శైలికి సరిపోయే నూనెలను ఎంచుకోవాలి**
**తక్కువగా పీల్చుకునే నూనెలు ఆరోగ్యానికి ఎంతో మంచిది**
**అన్ని వంటలకూ సరిపోయేలా ఒకటే నూనె ఉండాలి**
**తిరిగి వాడినా పాడవని నూనెలు మేలు**
**నూనె వాసన వంటల రుచిని చెడగొట్టకూడదు**

వంటల్లో ఏ నూనె వాడుతున్నామనే విషయంపై పెద్దగా ఎవరూ ఆలోచించరు. కానీ మనం రోజూ తినే ఆహారం ఆరోగ్యంగా ఉండాలంటే నూనె విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. మనం ఎంచుకునే నూనెను బట్టి వంటల రుచి, మన ఆరోగ్యం ఆధారపడి ఉంటాయి. ఈ నేపథ్యంలో వంట నూనె ఎంపికలో ఎలాంటి విషయాలు గమనించాలో చూద్దాం..

**వండే పద్ధతిని బట్టి నూనె**

మన వంట గదిలో రకరకాల వంటలు చేస్తుంటాం. కొందరు వేపుళ్లు ఎక్కువగా ఇష్టపడితే, మరికొందరు తక్కువ నూనెతో వండుకుంటారు. మనం వండే పద్ధతికి సరిపోయే నూనెను ఎంచుకోవడం చాలా ముఖ్యం. వేడిని తట్టుకునే నూనెలు వంట రుచిని పెంచుతాయి. వంట శైలికి తగ్గట్టుగా నూనె ఉంటేనే ఆహారం కూడా రుచిగా మారుతుంది.



**ఎంత నూనె?**

వంటల్లో ఎంత నూనె వాడుతున్నామనేది చాలా మంది గమనించరు. కొన్ని నూనెలను పదార్థాలు ఎక్కువగా పీల్చుకుంటాయి. దీనివల్ల వంటకాలు హెవీగా మారి శరీరంలో కొవ్వు పెరుగుతుంది. తక్కువగా పీల్చుకునే నూనెలను వాడితే ఆహారం తేలిగ్గా ఉంటుంది. నూనె వాడకం కూడా తగ్గుతుంది.

**అన్నింటికీ ఒకటే**

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ నుంచి రాత్రి డిన్నర్ వరకు రకరకాల నూనెలు మార్చడం కష్టం. అన్ని వంటలకూ సెట్ అయ్యే నూనెను ఎంచుకుంటే పని సులువవుతుంది. ప్రతి వంటకానికి ఒక నూనె చొప్పున మార్చాల్సిన అవసరం ఉండదు. అన్ని రకాల వంటలకూ సరిపోయే నూనె వంట గదిలో ఉండటం ఎంతో మేలు చేస్తుంది.

**తిరిగి వాడేటప్పుడు**

భారతీయ వంటల్లో ఒకసారి వాడిన నూనెను మళ్లీ వాడటం కామన్. ఇలా నూనెను మరిగించినప్పుడు అది త్వరగా పాడవకూడదు. నూనెలు వేడి చేసినప్పుడు వాసన, రుచి మారిపోతాయి. కాబట్టి ఎక్కువ వేడిని తట్టుకుని నిలిచే నూనెలను ఎంచుకోవడం మంచిది. దీనివల్ల ఆహార నాణ్యత దెబ్బతినకుండా ఉంటుంది.

**మసాలాల రుచి ముఖ్యం**

మన వంటల్లో రకరకాల మసాలాలు, పోపులు వాడుతుంటాం. వంట నూనె వాసన ఆ మసాలాల రుచిని అణచివేయకూడదు. నూనె ఫ్లేవర్ ఎప్పుడూ లైట్‌గా ఉండాలి. అప్పుడే వంటల్లోని అసలైన రుచులు బయటకు వస్తాయి.

**బ్లెండెడ్ నూనెలతో మేలు**

మార్కెట్లో ఒకే రకమైన గింజల నుంచి తీసిన నూనెలు ఉంటాయి. రెండు, మూడు రకాల నూనెలు కలిపిన బ్లెండెడ్ నూనెలు కూడా దొరుకుతాయి. ఇవి వేర్వేరు నూనెలలోని పోషకాలను ఒకేచోట అందిస్తాయి. వీటిని వాడటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.